క్లుప్తంగా

ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

- ఎమ్మెల్యే కేపీ, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె

మార్కాపురం టౌన్: దుర్గామాత చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ఆకాంక్షించారు. మార్కాపురం నియోజకవర్గ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

దొనకొండ: మండలంలోని పెదన్నపాలెం పంచాయతీ పరిధి చిన్న గుడిపాడు గ్రామానికి చెందిన పిచ్చాల శ్రీనివాసరెడ్డి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ మెరుగైన వైద్యం చేయించుకోవడానికి సీయం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ విషయాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు కాకర్ల క్రిష్టారెడ్డి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేలా కృషి చేశారు. రూ.5 లక్షలు మంజూరు కాగా.. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేశారు. ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డికి, బూచేపల్లి శివప్రసాదరెడ్డికి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానం ప్రాణదానం

గిద్దలూరు రూరల్: రక్తదానం చేయడం వల్ల మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని గిద్దలూరు ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో మార్కాపురం డీఎస్పీ వీరరాఘవ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో మాట్లాడారు. రక్తదానం చేడయం వల్ల ఎటువంటి అనారోగ్యం కలగదన్నారు. డీఎస్పీ, సీఐ దేవప్రభాకర్, గిద్దలూరు ఎస్సైలు మహేష్, అజిత, అర్ధవీడు ఎస్సై నాగమల్లేశ్వరరావు, కంభం ఎస్సై పులి రాజేష్, బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు, డాక్టర్ బూరుగుల ఖాదర్ బాషతో పాటు మొత్తం 70 మంది రక్తదానం చేశారు. రాచర్ల ఎస్సై కృష్ణపావని, కొమరోలు ఎస్సై సుబ్బరాజు,మాజీ సైనికులు పాల్గొన్నారు.



వాసవీ అమ్మవారికి పూజలు చేస్తున్న గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు



త్రిపురాంతకం ఆనంద నిలయంలో సామూహిక చండీ హోమాలు



త్రిపురాంతకం ఆలయంలో భక్తులు

జయ జయహే మహిషాసురమర్దిని

మార్కాపురం టౌన్: దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం మార్కాపురంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, బంగారమ్మ దేవాలయం, మార్కండేశ్వరస్వామి ఆలయాల్లో మహిషాసురమర్దనిగా, శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారు వీరలక్ష్మీ దేవి, ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

పొదిలి: స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, నిర్మమహేశ్వరస్వామి, కంభాలపాడు అంకాళమ్మ ఆలయాల్లో అమ్మవారు మహిషాసురమర్దని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదాతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు రామాలయం, కొనకమిట్ల రామదూతక్షేత్రం, పెదారికట్ల శివాలయం, మహాలక్ష్మమ్మగుడి, రేగడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో కుంకమార్చన నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని కేతగుడిపిలోని కేదారేశ్వర స్వామి ఆలయంలో పార్వతీదేవి, నాగెళ్లముడుపులోని పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు 108 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. అన్నదానంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కనకదుర్గమ్మగా దర్శనమిచ్చిన ఈశ్వరీదేవి

దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో ఈశ్వరిదేవి 8వ రోజు ఆదివారం కనకదుర్గమ్మగా దర్శనమిచ్చారు. సోమవారం ఉజ్జయిని మహంకాళిగా దర్శనం ఇస్తారు.

పెద్దారవీడు: రాజంపల్లె సమీపంలో వెలసిన శ్రీ గొంద్రాలికొండ తిరుమలనాథస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారు గాయత్రి అలంకరణలో భక్తులకు ఆదివారం దర్శనమించారు. శ్రీ గొంద్రాలికొండ ఆర్యవైశ్య అన్నసత్రం సభ్యులు వ్యవహరించారు. అన్నదానం ఏర్పాటు చేశారు.

కురిచేడు: పెద్దమ్మ తల్లి ఆలయంలో శాంతిహోమం చేస్తున్నట్లు నిర్వాహకుడు శివ తెలిపారు. కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

బేస్తవారిపేట: స్థానిక వాసవీకన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో ఆదివారం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెద్దదోర్నాల: పట్టణంలోని పలు దేవాలయాల్లో వెలసిన అమ్మవార్లకు భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అమ్మవారు సంతానలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

గిద్దలూరు రూరల్: వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారిశాలలో అమ్మవారు ఆదివారం భక్తులకు దుర్గాదేవి అమ్మవారి అలంకరణలో దర్శనమిచ్చారు. కాశినాయన కుంటలో గల గాయత్రి మాత ఆలయంలో పూజలు నిర్వహించారు.

దర్శి: స్థానిక కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా దర్శనం ఇచ్చారు. భక్తులందరికీ అన్నదానం చేశారు.

త్రిపురాంతకం: శ్రీబాలాత్రిపురసుందరీదేవి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దుర్గాష్టమి సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం జరిగింది.

కంభం: అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు 108 కళాశాలతో పుర వీధులలో గ్రామోత్సవం నిర్వాహించారు.

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

యర్రగొండపాలెం: శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిశాలలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన పట్టు వస్త్రాలను సమర్పించారు. దేవస్థానం కమిటీ, ఆర్యవైశ్య సంఘం నాయకులు సూరె వెంకట ప్రసాద్, జి.కృష్ణమూర్తి, జి.రమణారావు, ఆర్.నరసింహారావు, కె.హరీష్, పి.రవికుమార్, బి.విజయ్‌బ్రహ్మం, సూరె వెంకటరమేష్, ఐ.వి.సుబ్బారావు, సూరె రమేష్, కందూరి రామయ్య, ఐ.సత్యనారాయణ, పబ్బిశెట్టి శ్రీనివాస్, కందూరి కాశీనాథ్, గురుప్రసాద్ పాల్గొన్నారు.

త్రిపురాంతకం: శ్రీమహాకామేశ్వరి పీఠం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆనందనిలయం వద్ద సామూహిక చండీహోమంలు వైభవంగా జరుగుతున్నాయి. త్రిపురాంతకంలో ప్రతి ఏటా ఆనంద నిలయంలో హైదరాబాద్‌కు చెందిన శ్రీమహా కామేశ్వరి పీఠం పండితులు భక్తజనులతో నవరాత్రుల్లో భాగంగా చండీహోమం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.



గొట్లగట్టు రామాలయంలో భక్తుల పూజలు



చంద్రమౌళీశ్వరస్వామి పూజలో పాల్గొన్న భక్తులు

భక్తి శ్రద్ధలతో చండీ హోమం

మార్కాపురం: దసరా నవరాత్రుల సందర్భంగా పట్టణ సమీపంలోని చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం చండీ హోమం ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ హోమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసుల దంపతులతోపాటు పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు.

గుంటి గంగా భవానికి ప్రత్యేక పూజలు

తాళ్లూరు (ముండ్లమూరు): జిల్లాలో ప్రసిద్ధి గాంచిన గుంటి గంగాభవాని అమ్మవారికి భక్తులు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. తహసీల్దార్ కేవీ ప్రసాద్ దర్శించుకున్నారు.



కురిచేడు: కనకదుర్గగా కన్యకాపరమేశ్వరి దేవి



మార్కాపురంలో మహిషాసురమర్దిని



పొదిలిలో మహిషాసురమర్దినిగా..



దర్శిలో దుర్గాదేవిగా దర్శనం



కేతగుడిపి కేదారేశ్వరస్వామి ఆలయంలో..



మార్కాపురంలో వీరలక్ష్మిగా రాజ్యలక్ష్మి



కురిచేడు: శ్రీ పెద్దమ్మ తల్లి



బేస్తవారిపేట: మహిషాసురమర్దినిగా..



గిద్దలూరు: దర్శనం ఇస్తున్న అమ్మవారు



కంభంలో దుర్గాదేవి అలంకరణలో..



సోమవారిపేటలో మహాదుర్గాదేవిగా..



దొనకొండ: కనక దుర్గమ్మగా..



రాజంపల్లిలో గాయత్రి అమ్మవారు

అభివృద్ధి మాటల్లో కాదు.. చేతల్లో..

- మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
- గొల్లపల్లి, కుంచేపల్లిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

పొదిలి రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా అభివృద్ధిని చేతల్లో చేసి చూపుతున్నామని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పొదిలి మండలంలోని గొల్లపల్లి, కుంచేపల్లిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం చేశారు. గొల్లపల్లిలో సర్పంచ్ పేరం చంద్రమ్మ, కోదండరామిరెడ్డి, కుంచేపల్లిలో జేసీఎస్ కన్వీనర్ పేరం సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి, పేరం నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ముందుగా గొలపల్లిలో నూతనంగా రూ.22.50 లక్షలతో నిర్మించిన ఉన్నగురువాయుపాలెం-ఈగలపాడు సీసీ రోడ్డు, జల్‌జీవన్‌మిషన్ కింద రూ.50 లక్షలతో ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలు, రూ.15.74 లక్షలతో నిర్మించిన సమీకృత పాల శీతలీకరణ కేంద్రం(బల్క్ మిల్క్ సెంటర్), రూ.20.80తో నిర్మించిన డాక్టరు వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్, రూ.16 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ, సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కుంచేపల్లిలో నూతనంగా రూ.40 లక్షలతో నిర్మించిన ఉన్నగురువాయుపాలెం-దాసర్లపల్లి సీసీ రోడ్డు, రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం వైఎస్ జగన్ సాకారం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ శ్రీధర్‌రెడ్డి, ఏఈ మస్తాన్‌వలి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్, ఏఓ జైన్‌లాబ్దీన్, పశు వైద్యాధికారి మంచికల మణిశేఖర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గొలమారి చెన్నారెడి, కల్లం సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, గుజ్జుల రమణారెడ్డి, గిరిబాబురెడ్డి, గూడూరి వినోద్, శాంసన్, నారాయణరెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు



గొలపల్లిలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విగ్రహం ధ్వంసం చేయడం అనాగరిక చర్య

పెద్దదోర్నాల: దివంగత నేత వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయటం అనారిక చర్య అని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పుల్లలచెరువు మండలం ముటుకులలో వైఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేయటం పిరికి చర్యగా అభివర్ణించారు. మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, జెడ్పీటీసీ సభ్యురాలు దుమావత్ లతాబాయి, ఎంపీపీ గుమ్మా యల్లేష్, సర్పంచ్ చిత్తూరి హరికలు తీవ్రంగా ఖండించారు.

పిరికిపంద చర్య

యర్రగొండపాలెం: వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అని పుల్లలచెరువు, యర్రగొండపాలెం మండలాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.వి.సుబ్బారెడ్డి, కె.ఓబులరెడ్డి అన్నారు. పుల్లలచెరువు మండలంలోని ముటుకుల గ్రామంలో శనివారం రాత్రి కొంతమంది వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటనపై స్థానిక రాజీవ్ అతిథి గృహంలో ఆదివారం మాట్లాడారు. వెంటనే నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో ముటుకులలో వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేస్తామని తెలిపారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు నాయక్, టి.రాంబాబు, ఎంఆర్ఎఫ్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



యర్రగొండపాలెం: మాట్లాడుతున్న నాయకులు

తర్లుపాడు ఖాజీగా అబ్దుల్ రహీమ్



నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం: తర్లుపాడు మండల ఖాజీగా షేక్ అబ్దుల్ రహీమ్‌ను నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన నియామకపత్రాన్ని ఆదివారం ఆయన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి నుంచి అందుకున్నారు. ఈ సందర్భంగా రహీమ్‌ను ఎమ్మెల్యే కేపీ అభినందించారు. నాయకులు ఎస్.రామసుబ్బారెడ్డి, అక్బర్, షేక్ మహబూబ్‌బాషా, మస్తాన్‌వలి, అల్లా దత్తా, మహబూబ్, మయూరి ఖాశీం తదితరులు పాల్గొని ఎమ్మెల్యేను సన్మానించారు.



సంక్షిప్తంగా

ఎస్ఐని కలిసిన వైఎస్సార్ సీపీ నేతలు

తాళ్లూరు(ముండ్లమూరు): నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వైవీ రమణయ్యను వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం కలిసి అభినందనలు తెలిపారు. సర్పంచ్‌లు పోశం సుమలతా శ్రీకాంత్‌రెడ్డి, వలి, చిమటా సుబ్బారావు, ఎంపీటీసీ గూడా సరస్వతి ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

ఆశ్రమ అభివృద్ధికి సహకరించాలి



కమిటీ సభ్యులకు చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ

పెద్దారవీడు: కాశినాయన ఆశ్రమం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్, మార్కాపురం కౌన్సిలర్, ఆశ్రమం గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ అన్నారు. దేవరాజుగట్టు సమీపంలో వెలసిన శ్రీ కాశినాయన ఆశ్రమంలో సేవ సంఘం అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డి అధ్యక్షతన ఆరాధనోత్సవాలపై సమీక్ష సమావేశం ఆదివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ డిసెంబర్ నెల 25, 26 తేదీల్లో జరిగే శ్రీ కాశినాయన ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. రూ. 6 లక్షలు చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారు. కుందూరు బాలిరెడ్డి, సనిశెట్టి ఆదినారాయణ్ణ, రామిరెడ్డి, సలహాదారులు వై. వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మానవతా సంస్థ ద్వారా సేవలు

దర్శి: మానవతా స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలందరికీ సేవలు అందిద్దామని ఆ సమితి చైర్మన్ ఎన్. రామచంద్రరెడ్డి విజ్ఞప్తి చేశారు. స్థానిక మండల సర్వసభ్య సమావేశం హాలులో ఆదివారం మాట్లాడారు. మువ్వల పార్థసారధి, కె. ప్రకాశరావు, సుధాకర్‌రెడ్డి, మీనిగశ్రీను, నాగేశ్వరరావు, రామారావు, ఓబయ్య, పాల్గొన్నారు.

విగ్రహ ధ్వంసం హేయం



పుల్లలచెరువులో మాట్లాడుతున్న నాయకులు

పుల్లలచెరువు: మండలంలోని ముటుకులలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం ధ్వంసం చేయడం హేయమైన చర్య అని వైఎస్సాఆర్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎల్, రాములు ఆదివారం అన్నారు. విగ్రహాలు ధ్వంసం చేస్తే పరిమాణాలు దారుణంగా ఉంటాయని హెచ్చరించారు. కందుల వెంకటయ్య, జానికిరఘు, ముటుకుల సర్పంచ్ దీవనయ్య, ,వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, ఎస్టీ సెల్‌నాయకులు బి.నాయక్, నాసర్‌వలి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గురువులతో పాఠశాల పూర్వ విద్యార్థులు

బేస్తవారిపేట: స్థానిక విజ్ఞాన్ పాఠశాల, విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో 2004-07 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఆటపాటలతో సందడిచేశారు. చదువుచెప్పిన గురువులకు శాలువ, పూలమాలలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.

కంభం: మండలంలోని జంగంగుంట్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 1988-89, 1989-90 బ్యాచ్‌కి చెందిన 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గురువులను ఘనంగా సన్మానించి, పాఠశాల స్మృతులను గుర్తు చేసుకున్నారు. పూర్వ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు లక్ష్మణరావు, వెంకట చెన్నారెడ్డి, సుబ్బారెడ్డి, రాధాక్రిష్ణ, గని వెంకటేశ్వర్లు, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

పంట కోసం భగీరథ యత్నం

కురిచేడు: అడపాదడపా కురిసినవర్షాలకు సాగుచేసిన పంటలను కాపాడుకునేందుకు రైతులు భగీరథయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా పొగాకు కోసం కిలోమీటర్ల కొద్దీ ట్యాంకర్ల ద్వారా నీటిని తోలి పంటలను కాపాడుకుంటున్నారు. ఎకరాకు అదనంగా రూ. 50 వేలు పెట్టుబడి అవుతున్నా కూడా రైతులు వెరవకుండా నీటిని తోలుతున్నారు. పంట ఎంతది గుబడి వస్తుందో తెలియకపోయినా రైతుల ప్రయత్నం లో ఏమాత్రం సడలింపు లేకుండా సాగు చేస్తున్నారు. బోర్లనీటిని, సాగర్‌కాలు వనీటిని పొగాకు పంటకు వాడుతున్నారు.



పొగాకు పంటకు ట్యాంకరునీరు పెడుతున్న మహిళా రైతు సుజాత



